ఏలూరు వద్దనున్న వేంగి గ్రామాన్ని రాజధానిగా చేసుకొని పరిపాలన చేశారు. కర్ణాటకలోని బాదామిని రాజధానిగా చేసుకొని పరిపాలించిన చాళుక్యులు వీరి బంధువులు. వీరి కాలంలో ఒక్కొక్కటిగా తెలుగు అక్షరాలు వెలుగు చూసి తెలుగుకి ప్రాణం పోశాయి. మహారాజు రాజ రాజ నరేంద్రుని కాలంలో రాజధాని రాజమహేంద్రవరం అనగా నేటి రాజమండ్రికి తరలించి పరిపాలన కొనసాగించారు. రాజ రాజ నరేంద్రుని పరిపాలనలో తెలుగు భాష లోని అచ్చులు పరిపూర్ణత చెంది ఆంధ్రులకి స్వర్ణయుగాన్ని అందించాయి. రాజ రాజ నరేంద్రుని గురువుగారైన నన్నయభట్టు ఆయన కొలువులో కవి పితామహుడు. ఆ రోజుల్లో అన్ని గ్రంధాలు, కావ్యాలు తెలుగేతర భాషలయిన సంస్కృతం, తమిళంలో ఉండటం వల్ల సుమారు 1050వ సంవత్సరంలో తన గురువైన నన్నయ భాట్టారకుని సంస్కృత మహాభారతాన్ని తెలుగులోకి అనువదించమని కోరాడు. అలా ఆనాడు తెలుగు కావ్యానికి అంకురార్పణ జరిగింది. నన్నయ భట్టు తనదైన శైలిలో సంస్కృత మహాభారత కావ్యంలోని ఆది, సభా పర్వాలని పూర్తి గాను, అరణ్య పర్వం లో కొంత భాగం తన జీవితకాలంలో అనువదించ గలిగాడు. అలా తెలుగు చరిత్ర పుటల్లో ఆదికవిగా సుస్థిర స్థానం సంపాదించుకున్నాడు. ఆయన పూర్తి చేయక వదిలి వేసిన మహాభారత కావ్యం పూర్తి కావడానికి ఇద్దరు కవులతో ఇంకొక మూడు వందల సంవత్సరాల కాలం పట్టింది. పన్నెండవ శతాబ్దం చివరలో ఈ రాజవంశం అంతరించింది. ఆ రోజుల్లో తెలుగు భాషని తెనుగు భాషగా పిలిచేవారు. తెనుగు అనగా దక్షిణ దిశ అని అర్థం. తెలగాణ్యులు మాట్లాడే భాష అవ్వడం చేత కాలక్రమేణా తెలుగుగా మారింది.

ఆ తరువాతి కాలంలో ప్రసిద్ధి చెందిన రాజులు వెలనాటి చోళులు. వీరు ధనాదపురం అనగా నేటి గుంటూరు జిల్లాలోని చందోలు గ్రామాన్ని రాజధానిగా చేసుకొని 1076-1216 సంవత్సరాల మధ్య నేటి కృష్ణాగుంటూరు జిల్లాలలోని కృష్ణానదీ తీరప్రాంతాలని పరిపాలించారు. విజయవాడ, గుంటూరు మధ్యలో ఉన్న తీరప్రాంతమే వెలనాడు. ఈ ప్రాంతంలో నివసించే వారిని వెలనాడులు అనేవారు. పల్నాటి యుద్ధంలో పాల్గన్న వీరి సైన్యం దాదాపుగా నాశనం అయింది. ఆ తరువాత కాకతీయ రాజులైన రుద్రదేవుడు, గణపతిదేవరాయల చేతిలో పరాజయం పాలై వారి రాజ్యం పూర్తిగా నశించింది.

అదే కాలంలో కాలచురి రాజులు పల్నాడు ప్రాంతంలోని గురజాలని రాజధానిగా చేసుకొని 10-12 శతాబ్దాల మధ్య ఆంధ్ర ప్రాంతాన్ని పరిపాలించారు. వీరిలో ప్రముఖులు నలగామరాజు, అతని సవతి సోదరుడు మలిదేవరాయలు. నలగామరాజు యొక్క మంత్రి నాగమ్మ, మలిదేవరాయలు యొక్క మంత్రి బ్రహ్మనాయుడు. అన్నదమ్ములైన ఈ ఇద్దరు రాజుల మధ్య రాజ్యం కోసం జరిగిన సంగ్రామమే ఆంధ్రుల కురుక్షేత్ర సంగ్రామంగా పేరుగాంచిన పల్నాటి యుద్ధం. శ్రీనాథ కవి సార్వభౌముడు రచించిన పల్నాటి వీరుల చరిత్ర కావ్యంలో 12వ శతాబ్దం కారంపూడిలో జరిగిన ఈ యుద్ధం గురించి విశదంగా వర్ణించాడు. అలనాడు జరిగిన యుద్ధంలో కలియుగ అభిమన్యుడైన బ్రహ్మనాయని పుత్రుని వీరమరణం, అతని భార్య మగువ మాంచాల గురించి చక్కగా ఈ కావ్యంలో వర్ణించాడు. ఆ యుద్ధంలో బ్రహ్మనాయని వర్గం గెలిచినా అప్పుడు జరిగిన సంగ్రామంలో జరిగిన అపార జన నష్టంతో కాలచురి రాజవంశం పతనమైపోయింది.

చరిత్ర ప్రసిద్ధి చెందిన కాకతీయ సామ్రాజ్యం 1083-1323 మధ్యలో ఓరుగల్లు అనగా నేటి వరంగల్ ప్రాంతాన్ని రాజధానిగా చేసుకొని ఆంధ్ర, తెలంగాణా ప్రాంతలలో పరిపాలన సాగించారు. వీరిలో గణపతిదేవరాయలు, రుద్రమదేవి, ఆమె మనుమడు ప్రతాపరుద్రుడు ముఖ్యులు. వీరి కాలంలోనే ప్రసిద్ధి చెందిన వేయిస్తంభాల గుడి, రామప్పదేవాలయాలు కట్టబడినాయి. సుమారు పన్నెండవ శతాబ్దంలో తెలుగు లిపిలోని అక్షరాలతో కన్నడ భాష జన్మించింది. కాకతీయుల సామంతరాజైన మనుమసిద్ధి కొలువులో ప్రముఖ అమాత్యుడు మరియూ కవి అయిన తిక్కన సోమయాజి సుమారు 1250వ సంవత్సరంలో నన్నయభట్టు మొదలు పెట్టిన మహాభారత కావ్య అనువాదాన్ని కొనసాగించి, ఆయన అసంపూర్తిగా వదలి వేసిన అరణ్యపర్వం తప్ప మిగిలిన అన్ని పర్వాలను తెలుగులోకి అనువదించాడు. అదే కాలంలో కాకతీయుల మరొక సామంతరాజు బద్దెనామాత్యునిగా పిలువబడే భద్రభూపాలుడు సుమతీ శతకమనే 100 నీతి పద్యాలని అచ్చ తెలుగులో రచించాడు. ఢిల్లీ నవాబు తుఘ్లక్ చేతిలో 1323లో ప్రతాపరుద్రుని పరాజయంతో కాకతీయ సామ్రాజ్యం పతనమయింది.

కాకతీయుల కాలంలో చాగి వంశజులు నేటి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు మరియూ కృష్ణా జిల్లాలలోని కొన్ని ప్రాంతాలకు రాజులుగా నేటి ప్రకాశం జిల్లాలోని గుడిమెట్ట, గుంటూరు జిల్లా వినుకొండ రాజధానులుగా 1118-1477వ సంవత్సరం వరకూ పరిపాలించారు.

కాకతీయ సామ్రాజ్యం అంతరించడంతో వారి సైన్యాధిపతులు చిన్న చిన్న రాజ్యాలని పరిపాలించారు. వీరినే నాయకరాజులని అంటారు. ఆ కాలంలో 1325-1448 సంవత్సరాల మధ్యన రెడ్డి రాజులు కోస్తా, మధ్య ఆంధ్ర ప్రాంతాలని అద్దంకి, కొండవీడు, రాజమండ్రి రాజధానులుగా పరిపాలించారు. రెడ్డి రాజ స్థాపకుడైన ప్రోలయ వేమారెడ్డి కొలువులో కవిరాజైన ఎర్రాప్రగడ నన్నయ పూర్తి చేయని అరణ్యపర్వ భాగాన్ని సంపూర్ణంగా అనువదించి తెలుగు ప్రజలకు మహాభారత కావ్యాన్ని అందించాడు. ప్రముఖ కవి శ్రీనాధుడు పెదకోమటి వేమారెడ్డి కొలువులో కవిగా ఎన్నో తెలుగు కావ్యాలని రచించాడు. విజయనగర సామ్రాజ్యాధీశుల చేతిలో పరాజయంతో 1448వ సంవత్సరంలో ఈ రాజ్యం అంతరించింది.

రెడ్డి రాజుల కాలంలో తెలుగు చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించ బడ్డ విజయనగర సామ్రాజ్య స్థాపన, నభూతో నభవిష్యతి అన్న విధంగా ఆ రాజవంశపు రాజులు 1336-1646 సంవత్సరాల మధ్యన నేటి కర్ణాటక రాష్ట్రంలో ఉన్న హంపీని రాజధానిగా చేసికొని,

కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలని పరిపాలించారు. వీరి కాలంలోనే మహాకవి బమ్మెర పోతన నేటి తెలంగాణా ప్రాంతంలోని వరంగల్ లో సంస్కృతం నుంచి భాగవతాన్ని తెలుగులోకి అనువదించి ఆంధ్ర మహాభాగవతాన్ని జాతికి అంకితమిచ్చాడు. సుమారు 1490వ సంవత్సరంలో సాళ్వ నర్సింహరాయలు తన గురువుగా భావించే తొలి వాగ్గేయకారుడు, పదకవితా పితామహునిగా పిలువబడే అన్నమాచార్యులు (1408-1503) రచించిన 32,000 వేల గీతాలని రాగిరేకుల మీద పొందు పరచి నేడు మనందరికీ ఆ సంపదని అందేలా చేశాడు. ఆ సాళ్వ నరసింహుని మనుమడే ఆంధ్ర భోజునిగా పెరుగాంచిన శ్రీకృష్ణ దేవరాయలు. ఆయన మహామంత్రి తిమ్మరుసు నేతృత్వంలో ఎన్నో యుద్ధాలు చేసి సామ్రాజ్య విస్తరణ గావించాడు. నేటి తిరుపతి, కాళహస్తి, శ్రీశైలం తదితర దేవాలయాల నెన్నిటినో మరమ్మత్తులు చేయించి ఆ సంపదని మనందరికీ చెందేలా చేశాడు. అష్టదిగ్గజాలుగా పేరుపొందిన ఎనిమిది మంది కవులతో భువన విజయంగా పేరు గాంచిన ఆయన సభ ఆ రాజ్యప్రజలని సాహిత్యప్రియులని చేసింది. వీరిలో ఆంధ్ర కవితా పితామహుడుగా పేరుగాంచిన అల్లసాని పెద్దన, వికటకవిగా పేరుగాంచిన తెనాలి రామకృష్ణ ముఖ్యులు. "దేశ భాషలందు తెలుగు లెస్స" అన్న మాట శ్రీకృష్ణ దేవరాయలు తెలుగు భాషకి ఇచ్చిన బిరుదు. తెలుగు భాష మీద మక్కువతో "ఆముక్తమాల్యద" అన్న కావ్యాన్ని రచించిన తొలి తెలుగు కవి మహారాజు. బీజాపూర్ సుల్తానుల ఆక్రమణతో 1646వ సంవత్సరంలో విజయనగర సామ్రాజ్యం అంతరించింది. ఆ రాజులే పోయినా రాజ్యాలు కూలినా, కాలాలు మారినా గాడ్పులే వీచినా తరగని చెరగని ఆనాటి కట్టడాలని నేటికీ హంపీ విజయనగరంలో చూడవచ్చు.

విజయనగర రాజుల కాలంలో బహమనీ సుల్తానులు నేటి మహారాష్ట్ర, కర్ణాటక మరియూ తెలంగాణాలలో కొన్ని ప్రాంతాలని కర్ణాటకలో ఉన్న గుల్బర్గా, బీదర్ రాజధానులుగా 1347-1527వ సంవత్సరం వరకూ పరిపాలించారు.

పదహారవ శతాబ్దంలో ప్రముఖంగా ఆంధ్రప్రదేశ్ ని పరిపాలించిన రాజులు కుతుబ్ షాహీ వంశజులు. వీరు 1518-1687వ సంవత్సరం వరకూ గోల్కొండ రాజధానిగా తెలంగాణా, కొన్ని ఆంధ్ర ప్రాంతాలని పరిపాలించారు. వీరి కాలంలోనే Technological Wonder గా పేర్కొన బడే శత్రు దుర్భేధ్యమైన గోల్కొండ కోట కట్టబడింది. పదమూడవ శతాబ్దంలో గొల్లవాళ్ళు మట్టితో కట్టుకున్న గొల్లకోటని పదహారవ శతాబ్దంలో కొండరాళ్ళతో కట్టి గోల్కొండగా పేరు మార్చారు. ఆ రోజుల్లోనే పైపుల ద్వారా నీటిని కొండ మీదికి తీసుకొని వచ్చారు. అలాగే మహారాజ మందిరం Air Condition చేయటం, కోట ప్రారంభ ద్వారం వద్ద కొట్టిన చప్పట్లు Special Acoustic Technology ద్వారా కొండ పైన ఉన్న వారికి వినపడటం, చిటిక వేస్తే రాజమందిరంలో ఉన్న వారికి వినబడటం వంటివి వారి కట్టడ నిర్మాణ ప్రావీణ్యం యొక్క మచ్చుతునకలు. వీరిలో ఆఖరి రాజు అయిన అబూహసన్ తానీషా కొలువులో తాహసీల్దారుగా పనిచేసిన కంచర్ల గోపన్న భద్రాచల రామాలయాన్ని కట్టి రామదాసుగా పేరుగాంచాడు. ఆ గుడి కోసం వెచ్చించిన ధనం ఇవ్వలేదన్న నెపంతో రాజు గారు రామదాసుని ఖైదు చేస్తే, సాక్షాత్ లక్ష్మణ సహిత శ్రీరాముడు తానీషా వద్దకు వచ్చి ఆ డబ్బుని చెల్లించి రామదాసుని ఖైదు నించి విడిపించారని చరిత్ర చెబుతోంది. ఈ నవాబుని ఢిల్లీ నవాబు ఔరంగజేబ్ జయించడంతో ఈ సామ్రాజ్యం అంతం అయింది. సుమారుగా ఇదే కాలంలో 1608వ సంవత్సరంలో రాయలసీమలో జన్మించిన శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి మునుముందు జరగబోయే విషయాలతో పొందుపరచిన కాల్జ్ఞన గ్రంధాన్ని రచించి సజీవ యోగసమాధిని పొందాడు. ఇదే కాలంలో అనవేమారెడ్డిగా పేరుగాంచిన యోగి వేమన వంద నీతి శతకాలని నేటి రాయలసీమలోని అనంతపూర్ లో రచించాడు. వాటినే మనం వేమన శతకాలు గా గౌరవిస్తున్నాము. ఆయన సమాధి ఇప్పటికీ అనంతపురం జిల్లాలో ఉంది. వీరి జనన మరణాల సంవత్సరం మీద ఉన్న తికమక వల్ల అవి నిర్ధారణగా ఎవరికీ తెలియదు. కొందరు ఈయన 13 లేదా 14 శతాబ్దాలకి చెందినవాడూ అని కూడా అంటారు. కాని C.P.Brown తేల్చిన జనన మరణ సంవత్సరాలు 1652-1730.

ఆ తరువాత ఆంధ్ర ప్రాంతమంతా అతి చిన్న రాజ్యాలతో నిండి పోయింది. వాటిలో ప్రముఖమైనవి బొబ్బిలి, విజయనగర సామ్రాజ్యాలు. వీరిద్దరి మధ్య జరిగిన ఘర్షణే 1757వ సంవత్సరంలో జరిగిన బబ్బిలియుద్ధం. బబ్బిలిరాజు రంగారావు, విజయనగర రాజు విజయరామరాజు మధ్య జరిగిన సంగ్రామమే బబ్బిలియుద్ధం. విజయనగర రాజుకి సహాయంగా ఫ్రెంచ్ సైన్యం వారి సైన్యాధిపతి బుస్సీతో సహ రావడం, బబ్బిలి రాహ్య సైనాధిపతి గజబల, సింహవిక్రమ బిరుదాంకితుడు రంగారావు బావమరిది అయిన తాంద్ర పాపారాయుడు లేక పోవడం వలన బబ్బిలి పరాజయం పాలై సమూలంగా నాశనమయింది. ఈ వార్త తెలిసిన తాంద్ర పాపారాయుడు విజయరామరాజుని చంపి ఆత్మార్పణం చేసుకున్నాడు.

అదే కాలంలో 1724-1948వ సంవత్సరం వరకూ హైదరాబాద్ నిజాం వంశజులు తెలంగాణా ప్రాంతాన్ని భాగ్యనగరమైన నేటి హైదరాబాద్ రాజధానిగా పరిపాలించారు. బ్రిటిష్ వారి సామంతులుగా 1948లో హైదరాబాద్ రాష్ట్రం ఆవిర్భవించింది. ఇదే కాలంలో అపర వాల్మీకిగా పేరుగాంచిన తెలుగు వాగ్గాయకారుడు తమిళనాడుకి చెందిన తిరువాయూర్ లో సుమారు 24,000 గీతాలని రచించి, స్వరబద్ధం చేశారు. కానీ 700 గీతాలు మాత్రమే ప్రాచుర్యంలోకి వచ్చాయి.


సుమారు 1805 వ సంవత్సరాని కల్లా ఆంధ్ర ప్రాంతంతో సహా భారతదేశ మంతా బ్రిటిష్ వారి పాలన క్రిందికి వచ్చింది. ఆ మారుతున్న కాలంతో పతనమవుతున్న తెలుగుభాషకి చేయూతని అందించి ప్రాణం పోసిన వ్యక్తి ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ (C.P.Brown). పుట్టిన దేశం బ్రిటన్ అయినా భాష మీద మక్కువతో తెలుగు నేర్చుకుని


వ్రాత అక్షరాలని ముద్రణకి అనుగుణంగా తీర్చిదిద్ది ఎన్నో తెలుగు పుస్తకాల ముద్రణకి కారణమయ్యాడు. అలాగే కొన్ని వేల తెలుగు పదాలతో ఆయన కూర్చిన ఆంగ్లం నుంచీ తెలుగు, తెలుగు నుంచీ ఆంగ్లం నిఘంటువు పుస్తకం ఆయనని తెలుగు ముద్రణాక్షర పితామహునిగా చిరంజీవిని చేసింది. భారతదేశపు స్వాతంత్రోద్యమానికి శంఖం పూరించిన తొలి విప్లవకారుడు కర్నూలు ప్రాంతానికి చెందిన పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి. అలాగే ఇరవై సంవత్సరాల చిరుత ప్రాయంలో బ్రిటిష్ వారితో మన్య ప్రాంత ప్రజల స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణాలడ్డిన వాడు అల్లూరి సీతారామరాజు. స్వాతంత్ర్య పోరాటంలో తన యావదాస్తిని దానమిచ్చిన నిస్వార్థ జీవి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు. ఇలా ఎందరో తెలుగువారు, తక్కిన భారతీయులు చేసిన త్యాగాలతో భారతదేశానికి బ్రిటిష్ వారి నుండీ August 15th, 1947న స్వాతంత్ర్యం వచ్చింది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నాటి తొలి రక్షణ మంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ తీసుకున్న చొరవ వల్ల బ్రిటిష్ మిత్ర రాజ్యమైన హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో ఒక భాగమయింది.

నేటి ఆంధ్రప్రదేశ్ ప్రాంతమంతా, తమిళనాడు ప్రాంతంతో కలసి ఆ రోజుల్లో మద్రాస్ రాజధానిగా మద్రాస్ ప్రెసిడెన్సీ రాష్ట్రంలో ఒక భాగంగా ఉండేది. సుమారు 1952వ సంవత్సరంలో మద్రాస్ రాజధానిగా తెలుగు వారి కోసం ఆంధ్ర రాష్ట్రం కావాలని ఎన్నో ఉద్యమాలు నడిచాయి. చివరకి ప్రకాశం జిల్లాలో పుట్టిన శ్రీ పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించడంతో నాటి ప్రధాన మంత్రి అయిన జవహర్ లాల్ నెహ్రూ తీసుకున్న చొరవ వల్ల ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు ముఖ్యమంత్రిగా కర్నూల్ తాత్కాలిక రాజధానిగా 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించింది. ఆ తరువాత 1956లో వచ్చిన భాషా ప్రాతిపదిక చట్టం వల్ల తెలుగు మాట్లాడే ప్రాంతాలైన తెలంగాణా, రాయల సీమ, కోస్తా, ఉత్తర ఆంధ్రా ప్రాంతాలతో హైదరాబాద్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 1956 నవంబర్ 1న నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిత్వంలో ఆవిర్భవించింది. గడచిన 60 సంవత్సరాలలో అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ అన్ని రంగాలలోనూ ప్రపంచ ఖ్యాతికి గాంచింది. మరల జరిగిన విభజన చట్టం వల్ల తెలంగాణా జిల్లాలు విడిపోయి రాయలసీమ, కోసా మరియూ ఉత్తరాంధ్రాలతో నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జూన్ 2, 2014న శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, విజయవాడ రాజధానిగా అవతరించింది. తెలంగాణా జిల్లాలతో ఏర్పడిన తెలంగాణా రాష్ట్రం శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు ముఖ్యమంత్రిగా హైదరాబాద్ రాజధానిగా అవతరించింది.

ఇలా కొన్ని వేల సంవత్సరాలు గడచినా, ఎందరో రాజులు పరిపాలించి అంతరించినా చెక్కుచెదరనిది తెలుగుజాతి, తెలుగు నేల, తెలుగు భాష. ఈ ప్రాంతం భారతదేశపు పదవ ప్రధానమంత్రి శ్రీ P.V.నరసిహారావు, అలాగే పరాయి రాష్ట్రాలలో మదరాసీలుగా పిలువబడుతున్న తెలుగు వారికి ఒక గుర్తింపుని, భాషకి ఒక గౌరవాన్ని తెచ్చిన వ్యక్తి ప్రముఖ నటుడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పదవ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావు వంటి ఎందరో జాతి గర్వించే బిడ్డలని భారతదేశానికి, తద్వారా ప్రపంచదేశాలకి అందించింది. తెలుగు భాషని భారతదేశంలో పుట్టిన ప్రాచీన భాషలలో ఒకటిగా భారత రాజ్యాంగం 2008వ సంవత్సరంలో గుర్తించింది. ఎందరో తెలుగువారు దేశవిదేశాలలో తెలుగు అసోసియేషన్స్ ని స్థాపించడమే కాకుండా ఆ దేశాలలో పుట్టిన పిల్లలు తెలుగు నేర్చుకోవడానికి ప్రోత్సహించి తెలుగుతల్లి యొక్క ఋణం తీర్చుకుంటున్నారు. అదేమాదిరిగా కొలంబస్‌లో ఉన్న Telugu Association Of Central Ohio (TACO) కూడా ముప్పై సంవత్సరాల క్రితం తెలుగుని, మనదేశ సంస్కృతిని ఇక్కడి పిల్లలకి అందించే ఉద్దేశ్యంతో స్థాపించబడి ఎందరో పిల్లలకి తెలుగు నేర్చుకోవడానికి అలాగే చరిత్ర మరియూ సంస్కృతిని తెలుసుకోవడానికి ప్రోత్సహించే ఒక వేదికని అందించి ఏటేటా ద్విగుణీకృత ఉత్సాహంతో ముందుకు సాగుతోంది.

ఈ చారిత్రాత్మక కథానిక Telugu Association Of Central Ohio (TACO) ముప్ఫయవ జన్మదినాన్ని పురస్కరించుకుని మన భావితరాల వారికి ఆంధ్రుల మరియూ తెలుగు చరిత్రని పరిచయం చేసే ఉద్దేశ్యంతో వ్రాయబడింది. •





*Congratulations to Milestones*
*30th Anniversary Celebration*

From

Sridhar Nannapaneni
President

Comtech Global Inc.

335 East Campus View Blvd,
Suite # 195, Columbus, OH – 43235
P: 614 796 1148
F: 614 423 2526
E: info@comtech-global.com
U: www.comtech-global.com

Save Money by Buying

**Factory Warranty Used New Car** Vs **Buying New car**

UNITED CAR LOT

*Looking for quality used cars*
*Get a key to your next car*
*call us or visit our website*

*We have experts to advise you to get your next luxury Cars like*

PORSCHE · MERCEDES-BENZ · LEXUS · LAND ROVER ABOVE AND BEYOND · JAGUAR · INFINITI. · Audi · ACURA

# U.C.L

**2539 Brice Rd**
**Reynoldsburg, OH-43068**
**Ph : (614) 548-1999**
**Fax : (614) 548-1998**
**cars@unitedcarlot.com**
**www.unitedcarlot.com**

***Indycarlot***
***Indianapolis, IN***
**Ph : (317) 399 9999**
**Fax : (317) 399 9909**
**cars@indycarlot.com**
**www.indycarlot.com**



ఎ ఎన్ ఆర్.. పూర్తి పేరు అక్కినేని నాగేశ్వరరావు అని తెలిసినా చలన చిత్ర అభిమానులకు, ప్రేక్షకులకు ఎ ఎన్ ఆర్ గానే సుపరిచితులు 1976 లోనే ఆయన హైదరాబాదులో 'అన్నపూర్ణ స్టూడియోస్' నిర్మించారు. 1996 నాటికి మొత్తం తెలుగు చలన చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌కు తరలి వచ్చేలా చేసారు.



ఏడు దశాబ్దాలపాటు చలనచిత్ర పరిశ్రమను శాసించిన మహానటుడు చదివింది ఆవగింజంత.. నేర్చింది, గ్రహించింది కొండంత ప్రసాదించింది.. వారసత్వ ప్రాభవాన్ని తరతరాలు కొనిపోగల ప్రతిభావంతులైన కథానాయకులను. ఎ ఎన్ ఆర్ నిరాడంబరానికి, మర్యాదకు, పలకరింపుకు, పెద్దరికానికి ప్రతిరూపం.

నటుడిగా ఆయన వైదుష్యం నిరుపమానం నాటకాల్లో స్త్రీ పాత్రలు వేశారు. సినిమాల్లో ఆయన ధరించిన పాత్రల్లో వైవిధ్యం ఊహకు అందదు.. నమ్మాలి. అందుకనే ఆయన 70 సంవత్సరాలు వివిధ పాత్రలు పోషించి అజరామరమైన కీర్తిని ఆర్జించారు. తెలుగులో ద్విపాత్రాభినయం (ఇద్దరు మిత్రులు) ఆయనతోనే మొదలు .

సాధువుగా, భక్త శిఖామణిగా, తాగుబోతుగా, ప్రియుడిగా, ప్రేమోన్మాదిగా, లాయర్ గా, జమీందారుగా, పాలేరుగా ఆయన వేయని వేషం లేదు. దేవదాసు సినిమాలో మద్యానికి, సిగరెట్లుకు బానిసైన పాత్రలో చూస్తాం. నిజ జీవితంలో ఆ రెంటికీ ఆయన దూరం. దేవదాసు పాత్రను బెంగాలి, హిందీ భాషల్లో ప్రముఖులు నటించారు. నటనలో మేరు శిఖరం దిలీప్ కుమార్ ఎ ఎన్ ఆర్ దేవదాసు అసలైన దేవదాసని పేర్కొనడం కంటే వేరే సత్కారం ఎందుకు .

ఆయన పాత్రల్లో విప్రనారాయణ, తెనాలి రామకృష్ణ, మహాకవి కాళిదాసు ఒక కోవకు చెందినవి. తుకారాం, కబీరు, శ్రీరామదాసు మరో కోవకు చెందిన పాత్రలు. రెంటికి మధ్య భూకైలాస్, చెంచులక్ష్మి సినిమాల్లో నారద పాత్ర.

ఒక్కసారి మిస్సమ్మ మొదలు .. గుండమ్మకథ , అర్ధాంగి, మూగమనసులు మాయాబజార్, బాటసారి, దొంగరాముడు ఆరాధన, సుడిగుండాలు, మేఘసందేశం, ప్రేమాభిషేకం, సీతారామయ్య గారి మనుమరాలు, ప్రేమనగర్, డాక్టర్ చక్రవర్తి, ఇల్లరికం, అనార్కలి, సువర్ణసుందరి.. మీ ఊహకు వచ్చిన చిత్రాలు తలచుకోండి. ఎ ఎన్ ఆర్ గుర్తు ఉండడు పాత్రలు గుర్తు ఉంటాయి. ఇంతకంటే ప్రమాణం లేదు. భానుమతి, సావిత్రి మొదలు శ్రీదేవి, జయసుధ, జయప్రద వరకు గల నాయికలతో, గుమ్మడి, ఎన్ టి ఆర్, ఎస్వీ రంగారావు, జగ్గయ్య వంటి ఉద్దండుల సరసన వీసం తగ్గకుండా నటించగలగడం ఎ ఎన్ ఆర్‌కు మాత్రమే చెల్లింది. దాదా ఫాల్కే పురస్కారం మరెన్నో పురస్కారాలు.. ప్రేక్షకుల అభిమానానికి సాటిరావు.. ఎ ఎన్ ఆర్ అజరామరుడు.












**సత్తిరాజు లక్ష్మీ నారాయణ** అంటే ఎవరికీ తెలియదు.
'బాపు' అంటే తెలుగువాళ్ళలో తెలియని వారుండరు.
పుట్టింది పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో...



అంతే పెరిగిందంతా చెన్నైలో.
ముళ్ళపూడి వెంకటరమణ తెలుగు దేశంలో పుట్టినా.. తేలింది చెన్నైలో. వీళ్ళిద్దరినీ కలిపింది రాత.. గీత చెన్నై ఆకాశవాణి బాలానందం కార్యక్రమాలు వాళ్ళు పరస్పరం పరిచయమైన వేళ ముక్కోటి దేవతలు సంతోషించారు. పులకించారు, పరవశించారు, వాళ్ళను మైత్రీ పాశంతో బంధించారు.. అప్పట్నించీ వాళ్ళు కలమూ కాగితంలా, బొమ్మలూ రంగులూ లా, దేహమూ ప్రాణమూలా కలిసిపోయారు.

అదొక మధుర క్షణం, వాళ్ళు సృష్టించిన కథలూ, చిత్రాలూ, చలన చిత్రాలూ తెలుగు లోగిళ్ళల్లో.. రెండు మూడు తరాలవారికి వాళ్ళ స్వంతమైపోయాయి. సహృదయతకు.. సృజనకూ వాళ్ళు నిలువుటద్దాలు. బాపు రేఖలతో, రంగులతో మాటాడితే రమణ అక్షరాలతో, మాటవిరుపులతో, హాస్యోక్తులతో అద్వితీయ రచనలు చేసాడు.

రమణ మాట సాయం చేస్తే, రేఖలతో రంగులతో బాపు బొమ్మలుగా మార్చి రుణం తీర్చేసేవాడు. చెల్లుకు చెల్లు.

బాపు, రమణ - తొలిచిత్రం 'సాక్షి' సాక్షిగా,.. ముత్యాల ముగ్గు మిస్టర్ పెళ్ళాం మొదలైన సంసార పక్షమైన చిత్రాలతో పాటు యావత్ ప్రపంచం గర్వించేలా, సంపూర్ణ రామాయణం.. సీతాకల్యాణం వంటి చిత్రాలను తీసి భారతీయ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారు. రమణ అందించిన రచనకు రమణ లేకుండా బాపు తీయవలసి వచ్చిన సినిమా 'శ్రీ రామ రాజ్యం'.
బాలకృష్ణ, నయనతార.. ఇందులో నటించారు.

'బాపు' పద్మశ్రీ పురస్కారంతో పాటు తమ చిత్రాలకు జాతీయ అవార్డులు, ఫిలింఫేర్ అవార్డులు అందుకున్నాడు.

ఎన్ని పురస్కారాలు రమణ సాన్నిహిత్యానికి సాటి రావు.. రమణీయంగా రాతలూ, బొమ్మలూ, చిత్రాలూ మనకు అచ్చంగా ఇచ్చేసి ఇప్పుడే వస్తా..
అంటూ అటు ఎటో వెళ్ళాడు. •


















కథ

# పిల్లాడొస్తాడా?

- పి.సత్యవతి

"రాజావారి" కుటుంబం దైనిక ధారావాహిక తాలూకు తొమ్మిదివేల తొమ్మిది వందల తొంభై తొమ్మిదో ఉదంతం ఒక గంటసేపు ప్రసారం కాబోతోంది. ఈ రోజు... అందులో నటించిన తారలంతా ఆ ఫలానా ధారవాహికలో తాము పాల్గొన్న అపురూప ఘట్టాలనూ జన్మసార్థక సన్నివేశాలనూ జుట్టు పైగకెగదోసుకుంటూ ముద్దుముద్దుగా మణిప్రవాళంలో ముచ్చటిస్తారు. ఈ ఉదంతం తప్పక చూడమని గత పదిరోజులుగా నిర్మాతలు చెవిలో ఇల్లు కడుతున్నారు. అందుచేత కాలేజీ నుంచీ వచ్చి అబ్బాయి వెంటనే తినడానికి స్వయంగా పీజ్జా తయారుచేసి పెట్టి, రాత్రిభోజనంలోకి వాడికిష్టమైనవి వండి, అమ్మమ్మకోసం రాగిజావ కాచి, తనకోసం పుల్కాలు చేసుకొని ఇటీవలే కొని గోడకి అమర్చిన పెద్ద "బుల్లితెర" ముందు కుదురుకున్న దివిజయ.

అమ్మమ్మ సావిత్రమ్మకు ఎనభై ఏడేళ్ళు... ఆమెను తన దగ్గర పదిరోజులుంచుకు పంపిద్దామని మొన్న తీసుకొచ్చుకుంది విజయ... విజయ వాళ్ళాయన ఏదో సమావేశంకోసం సింగపూర్ వెళ్ళి వున్నాడు. కూతురికి వివాహం అయి అమెరికా వెళ్ళింది. కొడుకు ఇంజనీరింగ్ చదువుతున్నాడు. నమూనా కుటుంబం.

అమ్మమ్మకి బుల్లితెర కార్యక్రమాలు నచ్చవు. గదిలో కూచోడమూ గిట్టదు. ఆకాశంలో ఒక చిన్న ముక్కా, నాలుగుచుక్కలూ, రెండు మొక్కలూ కనపడతాయని సాయంత్రం కాగానే బాల్కనీ లోకి చేరుతుంది. అలా బాల్కనీలో కూచున్న అమ్మమ్మ హడావిడిగా లోపలికొచ్చి "బాగా మబ్బేసింది. చినుకులు కూడా మొదలయినై. ఇంకా పిల్లాడు రాలేదే!" అంది

రాజాగారి కోడలు కోడలికి కోడలు పాత్రధారిణి సకలాలంకార భూషితంగా అప్పుడే తెరమీదకొచ్చి వీక్షకులకు వినమ్రంగా నమస్కారం చేసింది." ఆ పిల్ల పెట్టుకున్న నెక్లేసు చాలాబాగుంది." అనుకుంటూన్న విజయ, అమ్మమ్మ మాటలకి ఉలిక్కి పడింది. అవునూ రాత్రి ఎనిమిదౌతున్నా పిల్లాడింకా ఇంటికి రాలేదేమిటీ? అయ్యో పిల్లాడు రాలేదు. రోజుకన్న ఒక అరగంట ఆలస్యమైనా అమ్మ కంగారుపడుతుంది ఫోన్ చేసి చెబుతాడు కదా?

వాడు ఫోన్ కూడా ఎత్తడంలేదే! ఏమైంది వీడికి?

దబ దబ చినుకులు.

ఒరేయ్ మోటూ, చింటూ, బబ్లూ బంటీ, మున్నా, రహీం రాజా, మా వాడేడిరా? ఫోన్ మీద ఫోను.

"ఏమో ఆంటీ" వాళ్లంతా.

"మీరంతా ఇంటికొస్తే వాడెందుకు రాలేదు? కాస్త ఫోన్ చేసి కనుక్కోండి మా బాబులు కదూ?"

"మాకూ పలకడం లేదు ఆంటీ"

వందోసారికూడా వాడి ఫోన్.స్విచ్డ్ ఆఫ్.

రోజు ఏడుగంటలలోపు వచ్చేవాడు పదైనా రాలేదు. ఏం చెయ్యాలిప్పుడు? వాళ నాన్న కూడా దేశంలో లేడే!! ఇప్పుడు ఫోన్ చేసి చెబితే కంగారుపడిపోడా?

"వస్తాడులే అమ్మా! ఎక్కడో చిక్కడిపోయి వుంటాడు. వాన తగ్గనీ వాడే వస్తాడూ" అని, తనకోసం పెట్టిన జావ తాగేసి సోఫామీద ముడుచుకుని పడుకుంది అమ్మమ్మ.

వాడు వెళ్ళే చోట్లు, వాడికున్న స్నేహితులు పరిచయస్తులు అన్ని నంబర్లూ అయిపోయాయి

పన్నెండు.

చుటుపక్కల ఇళ్లల్లో టీవీలన్నీ బందయ్యాయి. అపార్ట్మెంట్ సెల్లార్ లోకి రావల్సిన వాహనాలన్నీ వచ్చేశాయి.

పిల్లాడురాలేదు

"వాడెక్కడో చిక్కుపడి వుంటాడు అని చెప్తున్నా కదా!! నువ్వలా జావకారిపోకు. వెళ్ళి కాస్త ఎంగిలిపడు" అంది అమ్మమ్మ మళ్ళీ

విజయకి ఒళ్ళుమండింది.

"వాడు రాలేదని నేనిక్కడ భయపడి చస్తుంటే తినమంటావేమిటీ? నువ్వు జావ తాగేశావుగా పడుకో!" అని కసిరింది.

"నేను నీరసంతో కళ్ళుతిరిగి పడిపోతే నా సేవ చెయ్యాలి నువ్వు... అందుకని ఎక్కడున్నా ఇంకొకర్ని ఇబ్బంది పెట్టకుండా నా సంగతి నేను చూసుకుంటాను అట్లా వూరికే కంగారు పడి ఏం చేస్తావ్? "అంది ఆవిడ.

బుల్లితెర రూపం సంతరించుకున్న విజయ మెదడు పైన ఎర్రని భయంకర దృశ్యాలు.

అంతులేని వేగంతో వస్తున్న మోటర్ సైకిల్ మీద ముగ్గురు పిల్లలు. ముగ్గురు చెవుల్లోనూ సెల్ఫోన్లు. మద్యం మత్తులో జోగుతూ అంతకన్న వేగంగా వస్తున్న లారీ డ్రయివర్! రోడ్డుమీద అడ్డదిడ్డంగా నెత్తురోడుతూ మూడు శవాలు. తెల్లటి టీషర్టు ఎర్రగా తడిసి ముద్దై!

వానలో వస్తున్న మోటర్ సైకిల్....చెయ్యి ఊపి లిఫ్ట్ అడిగాడు గుర్తు తెలియని వ్యక్తి. మోటర్ సైకిల్ ఆగింది. ఆ వ్యక్తి వీడిని రోడ్డు మీదకి ఈడ్చి బాగాకొట్టి ల్యాప్టాపూ సెల్ఫోనూ పర్సూ, మోటర్ సైకిల్ తాళాలూ లాక్కుని వెనక్కి తిరిగిచూడకుండా పోయాడు, వీడు స్ప్రహలేకుండా రోడ్డుమీద. పడివున్నాడు... వెంకటేశ్వరస్వామీ అలా జరగనివ్వకు. మెట్లన్నీ ఎక్కి కొండకొస్తాను.

ఎవడిదో పుట్టిన రోజు.. వాడు వీడిని. పార్టికి రమ్మన్నాడు. వీడు రానంటాడు. వాడు వెక్కిరిస్తాడు. వీడికి రోషమొచ్చి వెడతాడు.. అక్కడ వాదాలు.. వాదాల్లోనించీ ముష్టి యుద్ధాలు. కొట్టుకోడాలు, వీడి గర్ల్ ఫ్రెండ్ ని వాడేదో అన్నాడనీ వాడి గర్ల్ఫ్రెండ్ని వీడేదో అన్నాడనీ! ఆవూపులో ..ఎవడిప్రాణం పోతుందో తెలీదు.

కృష్ణలో ఈతకి పోయి మునిగిపోయిన యువకుడు.

కొన్ని వేల రూపాయల క్రికెట్ బెట్టింగ్లు! డబ్బొచ్చిందా జల్సాలే జల్సాలు. ఎక్కడినించీ తేవాలి ఓడిపోయిన డబ్బు? స్కూటర్లు మోటర్ బైకులు ల్యాప్టాపులు దొంగిలించి అమ్మాలి. పోలీసులు పట్టుకుని మొహానికి ముసుగేసి వీక్షకులముందు పెడతారు. ఆ ముసుగుల్లో అమాయకుడైన మనవాడు తెలీకుండా ఇరుక్కోలేదు కదా?

"మన పిల్లాడు అట్లాంటి వాటి జోలికి పోడు. ఊరికే పిచ్చి ఆలోచనలు చెయ్యకు.. ఇరవై ఏళ్లకి పైగా పెంచుకొస్తున్నావు నీకొడుకు ఎలాంటివాడో నీకు తెలీదా? చూడు ఎట్లా చెమటతో తడిసిపోతున్నవో నిస్త్రాణ వస్తుంది.. కాసిన పాలుతాగు'' మళ్ళీ అమ్మమ్మ

"నా పిల్లాడొచ్చేదాకా పచ్చిమంచినీళ్ళు కూడా ముట్టను. నా ఒక్కగానొక్క కొడుకు నా ప్రాణం''

అమ్మమ్మ మాట్లాడలేదు

"ఈ మధ్య వీడు మన సందుచివరి ఇంట్లో వుండే సంధ్యని నాలుగైదు సార్లు మోటర్ సైకిల్ ఎక్కించుకొచ్చాడు. అదేమైనా ప్రేమ వ్యవహారం అనుకుని వాళ్ల వాళ్ళు వీణ్ణి చావకొట్టారేమో! మనకులంకాదు కదా వాళ్ళు. మన వెంకట్రత్నంగారి మనవణ్ణి అట్లాగే కొట్టి పడేశారు తెలుసుగా?'' విజయ చెప్పింది మౌనంగా విని ఊరుకుంది అమ్మమ్మ

రెండు, మూడు నాలుగు గంటలు

గదిలో పచార్లు చేస్తూ ప్రతిచిన్న అలికిడికీ ఉలిక్కిపడుతున్న విజయకి ఉన్నట్లుండి వాంతి అయింది. అమ్మమ్మే మెల్లిగా ఆమెని మంచందాకా నడపించి మార్చుకోడానికొక నైటి ఇచ్చింది.

మంచం మీద పడుకున్న విజయను శోకపు వరద ముంచెత్తింది. నిస్సహాయంగా ఆ వెక్కిళ్ళు వింటూ వుండిపోయింది అమ్మమ్మ. విజయ ఇంకా చెప్పింది.. మొన్నటికి మొన్న స్నేహితులే ఒక పిల్లాడిని చంపేసి కాలవలో పడేశారు. ఇప్పుడెవరు స్నేహితులో ఎవరు శత్రువులో కనుక్కోలేం అమ్మమ్మా!

"నీకన్నీ ఇట్లాంటి ఆలోచనలో ఎందుకొస్తయ్ తల్లీ! రాత్రి నుంచీ నువ్వు అన్నీ అపశకునాలే మాట్లాడుతున్నావ్? మీ తాతయ్య ఉద్యమంలో పనిచేసేటపుడు పదేసిరోజులు ఇంటికొచ్చేవారే కాదు. అప్పుడిట్లా సెల్ఫోన్లా ఏమాన్నానా? అట్లాగ ఎదురుచూస్తూ మా పన్లు మేం చేసుకునే వాళ్ళం..'' అంటూ ఆ రోజులు గుర్తు చేసుకుంది అమ్మమ్మ.

తన పెళ్లైన మూడేళ్ళకే అత్తగారు పోతే మావగారు తన ఈడావిడని మళ్ళీ పెళ్ళి చేసుకున్నారు. ఆవిడ పిల్లల్నీ తన పిల్లల్నీ కలిసి ఇద్దరూ పెంచేవాళ్ళు. అదీకాక. మావగారి పెద్ద భార్య తాలూకు ఆడపిల్లలు పురుళ్ళు పోసుకోడానికొచ్చేవాళ్ళు. ఆడపిల్లలు పసిపిల్లలు ఇంటనిండా!! ఆ గుంపెడు పిల్లల్లో ఎవడెప్పుడు ఇంటికొచ్చేవాడొ ఎందుకు రాలేదో ఇట్లా ఊహించుకుంటూ ఏడుస్తూ కూచోడానికి ఎవరికి తీరింది? ? పిల్లలతో కూచుని కాసేపు మంచీ చెడూ మాట్లాడుకోడానికి సమయం ఎక్కడిది? మావగారే పిల్లందర్నీ కూచోబెట్టి ఎపుడైనా కథలు చెప్పేవాడు. ఆడవాళ్ళకి ఇంట్లో పనులే సరిపోయేవి. తన భర్తకి ఉద్యమాలు. మీటింగులు. పెద్దకొడుక్కి ఇరవై ఏళ్ళొచ్చాయోలేదో సంఘాలు ఊరేగింపులు! పోలీస్ భయాలు, అజ్ఞాత వాసాలు.. వాళ్ళేవో మంచిపన్లు చేస్తున్నారనే నమ్మకంతో తమ పన్లు తము చేసుకుంటూ వుండేవాళు ృ. ఎప్పుడూ ఇట్లా హైరాన పడలా... ఒక వేళ వీడూ ఏదో మంచిపని కోసం ఎక్కడైనా ఆగిపోయాడేమో! ఎవరికైనా సాయం చేయడానికి వుండిపోయాడేమో! అని

ఎందుకనుకోదీ పిల్ల? తన పిల్లాడిమీద తనకే లేకపోయే! లోకం మీదా నమ్మకం లేకపోయే ! అనుకుని అమ్మమ్మ కాస్త చిరాకుపడింది

"ఆ రోజులు వేరమ్మమ్మా! ..ఇప్పటి పిల్లల సంగతి నీకు తెలీదు రోజూ పేపర్ చదువు తెలుస్తుంది.''

"అవున్లే అమ్మా! అప్పుడు వాళ్లకి ఏవో ఆశయాలనీ అవీ వుండేవి.. కోరికలూ డబ్బులూ కూడా తక్కువే ఎక్కడ ఎవరికి ఏ అవసరం వచ్చినా మీ మామయ్య అక్కడ ఉండిపోయేవాడు, వాడికి తిండీ నీళ్ళూ కూడా గుర్తొచ్చేవి కాదు వీడికి వాడి పోలిక వచ్చిందేమో .అనుకుంటూన్నాను...'' అంది అమ్మమ్మ.

"వాడికి ప్రతిరోజూ చెబుతాను. తనకు మాలిన ధర్మానికి పోయి నువ్వు అనవసరమైన విషయాల్లో ఇరుక్కోకు, లేని పోని బురద అంటించుకోకు అని,. మనం ఎవర్నీ ఉద్ధరించక్కర్లేదు మనని మనం ఉద్ధరించుకుంటే చాలనీ ! మన చదువేదో మనం చూసుకుని జీవితంలో స్థిరపడలని!!. అడిగిన వన్నీ ఇస్తాను. ఏదిష్టమో అదే వండిపెడతాను. బయటికెళ్లాక ఎట్లా వుంటాడో ఏం చేస్తాడో మనకేం తెలుస్తుంది'' కళ్ళు తుడుచుకుంటూ అంది విజయ.

అంటే ,వాడు ఎవరికోసమూ ఏమీ చెయ్యడనీ ఇట్లా తను ఊహించే ప్రమాదాల్లో ఇరుక్కుంటాడనీ విజయ ఉద్దేశమా ఒక వేళ వాడికి ఏ ప్రమాదమన్నా జరిగుంటే వాడికి సాయం చేసి ఇంటికి తెచ్చేవాళ్ళే వుండరా? ఆ ఊహ కూడా రావడం లేదు., ఆ ఇంట్లో పుట్టి పెరిగిన తన మనవరాలికి! పైగా గట్టి నమ్మకంతో వుంది ఏదో చెడే జరిగిందని! పరిస్థితుల్లో అంత మార్పొచ్చిందా అని ఆశ్చర్యపోయింది అమ్మమ్మ.

కొన్ని యుగాలకి సూర్యుడొచ్చాడు. పిల్లాడురాలేదు. వాకిట్లో పడివున్న

పాల పొట్లాలూ వార్తాపత్రికా తీసుకుని పని చేసిపెట్టే దుర్గ వచ్చింది.

"లేమ్మా ! లేచి కాసిని కాఫీ తాగి ఇప్పుడేం చెయ్యాలో చూడు .నీ స్నేహితులెవరికైననో మీ ఆయన స్నేహితులకెవరికైననో ఫోన్ చేసి పిలు. అట్లా ఏడిస్తే ఏమవుతుంది. " అని మళ్ళీ బ్రతిమిలాడింది అమ్మమ్మ

విజయ పత్రికలోని సిటీ టాబ్లాయిడ్ తీసుకుని అందులో హత్యలు, ప్రమాదాలూ దొంగతనాలూ వేసే పేజీ చూసింది. ఎక్కడా తన పిల్లవాడికి సంబంధించిన వార్తలాంటిది కనిపించలేదు. రోజూ వుండే వివాహితల ఆత్మహత్యలూ రోడ్డుప్రమాదాలూ వగైరాలున్నాయి. కాస్త కుదుటపడి కాఫీ తాగుదాం అనుకుంది కానీ అది నోటికి పోలేదు. కడుపులో తిప్పింది. అయినా రాత్రి జరిగిన సంఘటన అప్పుడే పేపర్లోకి ఎట్లా ఎక్కుతుంది? ప్రమాదం పాలై రోడ్డు మీద పడివున్న వాడిని ప్రమాదం పాలై రోడ్డు మీద పడివున్న వాడిని పట్టించుకునేదెవరు? పోలీసులకో, నూట ఎనిమిదికో ఫోన్ చేసే తీరిక ఎవరికి? లేనిపోని బురద అంటించుకోవడం ఎందుకు, మన పని మనం చూసుకుపోదాం అనుకుంటారు కదా అందరూ!

అప్పుడు

పిలిచే గంట మోగింది,

"ఎవరే వార్త మోసుకొచ్చారో" అని సోఫాలో కూలబడి పోయింది విజయ

"ఒకవేళ పిల్లాడే వచ్చాడేమో! దుర్గమ్మా త్వరగా తలుపు తియ్ తల్లీ" అంది అమ్మమ్మ •

## మాతృదేవోభవ

అమ్మంటే తెలుపడానికి భాష చాలడంలేదు. కాని అమ్మ గురించి మరీ మరీ చెప్పాలన్న ఆశ ఆగడం లేదు.

అమ్మా...!

ఎప్పుడు తలచినా మదిలో ఓ మధుర భావం, పెదాలపై ఓ సుందర హాసం. పురిటి నొప్పుల్ని సైతం లెక్కపెట్టక, తొలిసారి నీ రూపురేఖల రక్ష సంభందమైన నన్నుచూసి మైమరచి మురిసి పోయిన ఓ బంగారు తల్లీ... వందనము

ఏ కష్టాన్నీ, కన్నీటినీ నా కను ఛాయలకైనా చేరనీక, నీ మమకారంతో కంటికి రెప్పలా కాపాడి, విద్యా బుద్ధులు నేర్పి, నను ఓ మనిషిగా తీర్చిదిద్దిన నా అనుభందాల వల్లీ... పాదాభి వందనము..

## నా భాషా సంస్కృతి

ఉగ్గుపాలతో నేర్చిన భాష నా తెలుగు భాష
అమ్మ పాడిన కమ్మని పాటలూ
బడిలో గురువులు నేర్పిన పాఠాలూ..
సుమతీ శతకాలూ, వేమన పద్యాలూ..
రామాయణ, మహాభారత, భాగవతాది కావ్యాలూ..
పురాణేతిహాసాలూ, వేదాలూ, వేదాంగాలూ,
ఆచార వ్యవహారాలూ, పూజా పురస్కారాలూ..


వివాహాది శుభకార్యాలూ, అపురూప శిల్ప సందతో
కూడిన దేవాలయాలూ..
సంగీత, నృత్య, నాటకాంకిత కళలూ,
మహోన్నతమైన భారతీయ కుటుంబ వ్యవస్థ..


ఆహా! ఎంత అత్యున్నమైనవీ మన సంస్కృతీ సంప్రదాయాలూ..
ఆచరిద్దాం, ఆనందిద్దాం.. అందిద్దాం భావి తరాలకు మన
వారసత్వపు కానుకగా ఈ "మాతృభాషనూ,
కుటుంబ సంస్కృతినీ, ఉన్నతమైన వివాహ వ్యవస్థనూ...!"

తరతరాల తెలుగు సాహితీ సంస్కృతిని, తెలుగు బిడ్డలకి
నేర్పాలన్న అకుంటిత దీక్షతో, కొలంబసు నగరమంతా, తెలుగు
వెలుగులు వెదజల్లుచున్న 'టాకో' మిత్రబృందానికి
మా సహృదయాంజలులు!

నమస్కారములు

సరితావేణు రావిపాటి


Shruthi Beauty Care
3530 W Dublin Granville Rd
Columbus, OH 43235
Threading, Facials, Waxing, Hairstyles
Henna
www.shurthibeautycare.com
614.923.8269


Congratulation to
TACO
on its 30 years celebrations
Venkata Chowdary
&
Neelima Nekkanti


Happy holidays
To the Telugu Association of Central Ohio members and their families.
Remember to include us in your plans for high end fashion / traditional silk selections in Sarees. Please contact...
KALYANI RACHURI
614-439-4105
614-799-2535
best wishes from:
Kalamandir
mandir
KANCHEEPURAM
Vara Mahalakshmi
Silks

# గడియారం

కథ

**బి.వి. నరసింహారావు,** బి.ఏ; బి.ఇడి.

గడియారం 'టిక్కు టిక్కు'
గంటలు నిముషాలు చూపు
గడియారం టిక్కు టిక్కు :
కాలం హద్దును కొలిచే
మూలం, అంకెల జాలం ॥
నీలో గడియార ముంది
నాలో గడియార ముంది
నికరమైన హెచ్చరికలు
నిత్యము మన కిచ్చేందుకు ॥
జ్ఞానికి అజ్ఞానికి ఈ
జాడ లెంతొ అవసరమే,
జ్ఞాని వోలె మాత్రము అ
జ్ఞాని వీని గ్రహియించడు ॥

ఈ పాట రఘు వాళ్ళ చిన్న బళ్ళో పంతులుగారు పెద్ద తరగతి పిల్లలకు నేర్పుతుండగా విన్నాడు. తానూ కలిసి వాళ్ళతో అన్నాడు. తత్వంలాంటి ఈపాట తనకు ఎంతవరకు అర్థమయిందో కాలేదో చెప్పలేము. అసలు ఆ పెద్ద తరగతి పిల్లలకు మాత్రం ఎంతవరకు అర్థమైనట్లో! ఆ మాటకు వస్తే బోధించే పంతులు గారికి మాత్రం ?

మాటల సందర్భంలో ఒకసారి రామ్మూర్తిగారు సుందరమ్మ గారితో అన్నారు "విన్నావూ? ప్రతి వాడిలో గడియారం ఒకటి వుంటుంది. అది టిక్కు టిక్కు మంటూ వుంటుంది. అయితే అతడు బైటి గడియారం మీద ఆధారపడినంతగా తన లోపలి గడియారం మీద ఆధారపడడు. చిక్కు అక్కడే వస్తూంటుంది." అని.

ఆ మాటలు విన్న సుందరమ్మగారు నిజమే అన్నట్లు తల వూపింది. అర్థమయ్యే తల వూపిందో, కాకే తల వూపిందో చెప్పలేము.

రఘు ప్రక్క గదిలో ఆడుకుంటున్నాడు. వాళ్ళ అమ్మా నాన్నా మాట్లాడుకునే మాటలు విన్నాడు. గడియారం పాట తరువాత, గడియారం మాట అతడిప్పుడు విన్నాడు. తనకదేమీ అర్థం కాలేదు. రామ్మూర్తిగారు ఈ మధ్యనే ఒక టిక్కు టిక్కుమనే గడియారం వాళ్ళ బడి కోసం కొని తెచ్చి ఇంటిలో వుంచిన సంగతి మాత్రం రఘు ఎరుగును.

రఘు మొదటి తరగతి చదువుతున్నాడు. కోమలమైన మనసు గలవాడు. కోటి వూహలు గలవాడు.

ఒకసారి రఘు వాళ్ళ నాన్న తన కోసం కొని తెచ్చిన కథా సూచక చిత్రాలు చూచుకుంటూ, ఎన్నో వూహించుకుంటూ తనలో తాను ఎంతైనా ఆనందించుకుంటున్నాడు. అటు ఇటు పోయే వాళ్ళందరినీ పిలిచి బొమ్మలు చూపుతున్నాడు. వాళ్ళు బొమ్మలు చూస్తూంటే.

'చెట్టు మీద కాకితో నక్క యేమంటోంది?'

'ఎలుకలన్నీ ఆ గంట చుట్టూ ఎందుకు చేరాయి?'

'ఆ కుక్క నీళ్ళల్లో ఏమి చేస్తోంది?'

అని, ఈ రకం ప్రశ్నల వర్షం కురిపిస్తున్నాడు వాళ్ళ మీద. తగిన జవాబులు చెప్పలేక వాళ్ళంతా తబ్బిబ్బవుతున్నారు.

మరొకసారి సుందరమ్మగారు గారెలు వండుతూ వుంటే రఘు మెల్లగా ఆమె దగ్గరకు చేరి, "అమ్మా! గారెలు నూనెలో వేస్తే చుఁయ్‌మంటాయేం?' అని అడిగాడు.

సుందరమ్మగారు ఎంతకాలం నుంచో గారెలు వండుతోంది గాని తనకెవ్వరూ ఇలాంటి ప్రశ్న వేసి వుండలేదు. పోనీ ఇలాంటి ప్రశ్నకు తానెప్పుడూ సమాధానం వూహించుకునీ వుండలేదు. కొడుకు అంతచక్కగా అడిగినందుకు ఆమె ఎంతో మురుసుకొని "అన్నీ చిత్రంగా అడుగుతాడమ్మా మా చిట్టిబాబు" అనుకొంది.

"బొమ్మలు చూసికూడా ఏమీ చెప్పలేకపోయారు వాళ్ళంతా" "గారెలు నూనెలో వేస్తే ఎందుకు చుఁయ్ మంటాయో అమ్మ ఎరగనే ఎరగదు'' అని అనుకున్నాడు రఘు. ఆ పైన తానేమనుకున్నాడో మనకు తెలియదు.

ఒకనాడు చాల చిత్రం జరిగింది.

రామ్మూర్తిగారు తెచ్చిన గడియారం వూడదీసి లోపల ఏమి వుందో చూడాలన్న కోరిక రఘుకి కలిగింది. కత్తీ, చాకూ తెచ్చి ఎలాగో దాన్ని వూడదీసి లోపల టిక్కు టిక్కుమనే యంత్రాన్ని చూశాడు. తిరిగి దాన్ని యథాప్రకారం సర్దుదామని ప్రయత్నం చేశాడు. కాని సాధ్యపడలేదు. నాన్న వచ్చి ఏమంటారోనన్న భయంతో అతని గుండెకాయ టిక్కు టిక్కుమని కొట్టుకోసాగింది. చేసింది తప్పాయె. ఆ సంగతి తనకే తెలిసింది.

రెండుచేతులూ గుండెకాయ మీద పెట్టుకొని కంగారుతో "అమ్మో! టిక్కు టిక్కుమని కొట్టుకుంటోంది లోపల! టిక్కు టిక్కుమని కొట్టుకుంటోంది లోపల!'' అంటున్నాడు.

లోపల పనిచేసుకుంటున్న అమ్మ ఆ మాటలు విని "బాబూ! గడియారం జోలికి వెళ్ళకు. నాన్నగారు కోప్పడతారు'' అంది.

“లేదే అమ్మా! చాల గబగబా కొట్టుకుంటోందే! గట్టిగా కొట్టుకుంటోందే!” అని ఏడ్పు సాగించాడు.

ఏమిటోనని అమ్మ లోపల నుంచి చప్పున వచ్చింది. కళ్లారా చూసింది. “ఏమిటిరా యీ పని? నాన్నగారు చూస్తే చంపుతారు” అంది.

“అందుకే నా లోపల గడియారం టిక్కు టిక్కుమని కొట్టుకుంటోందే. నాన్నగారికి తెలియకుండా గడియారం వూడదీశానని, తప్పు చేశానని అది టిక్కు టిక్కుమని కొట్టుకుంటోందే” అని గోలపెట్టి ఏడవడం ప్రారంభించాడు.

అమ్మకిదంతా అయోమయంగా వుంది, కొడుకుని కేకలెయ్యడమా, సముదాయించడమా అమ్మకు తోచింది కాదు. “పాపం! కుర్ర సన్యాసి ఏదో తెలియక ముందు గడియారం విప్పి వుంటాడు. దాన్ని తిరిగి సరిచెయ్యలేక పోయాడు. చేసింది తప్పని గ్రహించి భయపడుతున్నాడు” అని జాలిపడింది ఆమె.

“ఊరుకో! ఫరవాలేదు నాన్నగారికి చెపుతా. కొట్టరులే, ఏడవకు” అని వూరడిస్తుండగా రామ్మూర్తిగారు అప్పుడే బడి నుంచి వచ్చారు ఇంటికి.

“ఏమిటీ గొడవ?” అని అడిగి విషయమంతా తెలుసుకున్నారు. ఇట్టే గ్రహించారు. చిన్న వెధవకి యిలాంటి తప్పు చేశానన్న భావన తనలో తనకు కలిగినందుకు అద్భుతమనిపించింది ఆయనగారికి. ఒక్క క్షణం పాటు నిలుచున్న చోటునే నిలబడిపోయి ఆలోచించారు.

తానొక బడిపంతులై అనేక పసిపిల్లల తత్వం బాగా తరిచి చూచిన వాడు కాబట్టి, చప్పున కుమారుణ్ణి దగ్గరకు తీసుకొని “ఫరవాలేదులే. ఏం జేస్తాం? వూరుకో. తప్పని నీ లోపల గడియారమే టిక్కు టిక్కుమని చెప్పింది కదా! ఇక ముందు ఎప్పుడూ ఇలాంటి పనిచెయ్యకే?” అని రఘు భయం, బెంగ తొలగించారు రామ్మూర్తిగారు.

‘ఆహా! తన కుమారుడు ముందు ముందు ఎంత గొప్పవాడు కాగలడో’ అన్న భావం అప్పుడే కలిగింది రామ్మూర్తిగారికి.

ఇక ఆ తల్లికి ఎలాంటి భావం కలిగిందో మరి. •

GO AUTO MAX
Save Money by Buying
**Factory Warranty Used New Car** Vs **Buying New car**
*We have experts to advise you to get your next luxury Cars like*
PORSCHE MERCEDES BENZ LEXUS LAND ROVER ABOVE AND BEYOND JAGUAR INFINITI. Audi ACURA
2537 Brice Road, Reynoldsburg, OH 43068. (614) 907-4080.

# decadent indian at maanas!



Maanas is a specialty Indian fine dining restaurant. Offering a wide array of selections from various parts of India, we are the one stop shop for a wholesome nutritious meal. Maanas offers a lunch buffet as well as a la carte for both Lunch and Dinner. We have a sprawling banquet space perfect for parties and celebrations with a full bar license. We offer catering for parties throughout Ohio. Check out the menu and other details on www.maanas.com

MaanaS

Maanas, 1335 Cameron Ave, Lewis Center OH. 43035 | (614) 434-6464

With Best Compliments From

VENKAT KOLLIPARA

CPA.MBA.MT

Certified Public Account

Specializing In Individual Income Taxes,
Small Business and Professional Corporations

For Appointment Call

(614) 777-4246

SAI NARTANA

SCHOOL OF DANCE

PEERTI PATANAM

Ph: 614 843 4206

e-mail: preetipatnana@gmail.com

Teaches

TOLLYWOOD

BOLLYWOOD

FOLK

FILMY DANCES


OUR EXCEPTIONAL SERVICE WILL MOVE YOU!
* Residential
* Investment
* Commercial
* Home Staging
* Relocation
* Land
* Property Values
* New Homes
SUE SACHDEVA
(614) 403-2903
www.Sue.Sachdeva@kingthompson.com
COLDWELL BANKER
KING THOMPSON
What's your home worth? Contact Sue for a FREE Market Analysis today.


A normal student on test day.
A MathWizard student on test day.
Prepare for Common Core!
MathWizard
Dublin
614.790.1111
Polaris
614.515.4260
Gahanna/New Albany
614.389.3830
Powell
614.389.3830
WK
WizKids
www.mathwizard.net

# SRI SAIBABA TEMPLE SOCIETY OF OHIO

2596 Lewis Center Rd, Lewis Center, OH 43035 Phone: 614-799-8411 www.srisaimandir.org
Tax Exempt 501 (C) (3) : 02-0541659

## Visit Saibaba Mandir





*PRIEST SERVICES*
*Our Temple has two highly acclaimed vedic Priests for all religious and devotional Services to meet devotee needs.*
*Please call*
*Sri Vidhyadhar Sharma 614-596-6597*
*or Sri Krishna Chaitanya Sarma*
*614-726-0960 for Scheduling*
*Inside or Outside the temple services.*

Weekdays 9:00 AM to 12:30 pm and 6:00 pm to 9:00 pm
Mandir Is open Every Day
Weekends- 9:00 am to 9:00 pm

Please visit www.srisaimandir.orgor call (614) 799-8411 for further details
facebook: Sri Sai Baba Family, Columbus OHIO

Thursday Bhajans: 7:30 PM to 8:30 PM Kakad Arati: 9:00 AM Madhyan Arati: 12:00 Noon Dhoop Arati: 6:00 PM Shej Arati : 8:30 PM

Aum Sri Samartha Sadguru Sri Sainatha Maharaj ki JAI! Samasta Lokaah Sukhino Bhavantu



AUTO • HOME • LIFE • BUSINESS AND MANY MORE

FARMERS INSURANCE

# CHANDRA
## INSURANCE AGENCY

7239 Sawmill Road, Suite 205 Dublin, Oh 43016

**SURESH CHANDRA**
*Insurance Agent*
*schandra@farmersagent.com*

*Bus : (614) 923-1100*
*Cell : (614) 327-6050*
*Fax : (614) 923-7090*
*Toll Free: 1(866) 923-1100*

**JAGAT NAYAR**
*Insurance Consultant*
*jagat.schandra@farmersagent.com*

*Bus : (614) 204-5973*
*Fax : (614) 453-6181*
*Help Point : 1(800) 435-7764*
*24 hr. claims: 1(888) 516-5656*



KELLERWILLIAMS.

Shalini Mathur
Realtor®

Are you looking to Buy or Sell Your Home?
Are you interested in a New Built?
Do you want to invest in Property?
I can help you get a better deal!



Cell: (614) 588-3024
E-mail: homesbyshalini@gmail.com
www.shalinimathur.com

*With Best Compliments from* **Vicki Ballenger**
Loan Officer, Concord Mortgage Group
Phone: (614) 212 6931
E-mail: Vicki@concordmg.com


StrategicSystems
we define success
INFORMATION TECHNOLOGY AND
SOFTWARE SOLUTION PROVIDER
Sixth Consecutive honoree by the Inc .500|5000 magazine as the Fastest Growing companies in America.
Honored as the Fastest Growing Company in Central Ohio for the Fourth Time
Recipient of the Computer Network Design & Systems award 2013
A Tech Serve Alliance Member
Minority Business Enterprise
An Inc 500 Company
Visit us @ www.strsi.com
EQUAL OPPORTUNITY EMPLOYER
485 Metro Place South, Suite 270 Dublin OH 43017
Phone: 614-717-4774 Fax: 614-413-2832


PREMIUM MEDICAL CARE, LLC
OCCUPATIONALMEDICINE
• Sports Physicals
• Work Injuries
• Drug Screen Testing
• Breath Alcohol Testing available
• MRO services are also available.
PREMIUM MEDICAL CARE
• Minor illnesses
• Upper Respiratory Infections
• Cough / Congestion
• Pink Eye
• Poison Ivy / Rashes
• Nausea / Vomiting / Diarrhea
• Sore / Strep Throat
• Urinary Tract Infections
• Earache / Ear Infection
• STD testing
Walk in injury care
• Lacerations
• Suture / Staple Removal
• Sprains / Strains • Back Pain
For Travelers Where are you going?
Check with http://cdc.gov for required vaccines for your destination.
with best wishes
Certified USCIS Civil Surgeons
United States Citizenship
Immigration Medicals
All required vaccinations available
4 Convenient Locations
Visit us on web at
http://www.premiumurgentcare.com
909 Morse Road
Columbus, Ohio 43229 (North)
85 Phillipi Road
Columbus, Ohio 43228 (West)
5175 East Main Street
Columbus, Ohio 43213 (East)
1981 Granville Pike (Lancaster)
Lancaster, Ohio 43130

with best compliments from



**Prashanthi Vadhi** D.D.S

Prashanthi Vadhi, DDS
Family & Cosmetic Dentistry

General Dentist providing family
and Cosmetic Dental Services

6100 East main St. Suite 110
Columbus OH 43213
For Appointment call
Phone: (614)864-6000

SIX MONTH SMILES COSMETIC BRACES 6MonthSmiles.com

invisalign The Clear Alternative to Braces

www.DrVadhi.com

School of PM™
For Project Management Courses

PMP®
PMI- ACP®
CSM®
CAPM®

www.schoolofpm.com
888-888-9917

*Our Educational institutes with international accreditation served over 15,000 professionals and over 4,000 companies*

School of PE™
For Engineering Courses

FE COURSES
PE COURSES
SE COURSES


www.schoolofpe.com
614-873-7475

30వ
సంవత్సర వేడుక
తెలుగు అసోసియేషన్
ఆఫ్ సెంట్రల్ ఓహాయొ

Best wishes
from
Dega Family

దీపావళి
శుభాకాంక్షలు

నూతన
సంవత్సర
శుభాకాంక్షలు


ALOHA®
Mind Math | English Reading & Writing
Call today to schedule a Free 2-hour class!!
To develop Focus
For Children 3 1/2 to 6 & 7 to 12
To Lengthen Attention Span
To Calculate faster than Calculator
To Develop Visualization
To Develop Right Brain
English Reading & Writing Programme from 3 1/2 to 12 yrs
Asia's Most popular ABACUS program in your neighborhood Line.
3468 x (1432/8) = ?
(8496 + 3260) less 40% = ?
Your child can solve these in seconds without paper, pen or calculator - all in mind.
For Details contact
Millennium Office Park 6063 Frantz Rd, Suite #106 Dublin OH – 43017
Ph No: 614-923-8685
e-mail : dublinoh@aloha-usa.com,
web : www.alohamindmath.com/dublinoh
Lewis Center : 8820 Commerce loop Dr Columbus OH – 43240
Ph : 614-923-8685
e-mail: Lewiscenteroh@aloha-usa.com
web: www.alohamindmath.com/lewiscenter

CONGRATULATIONS TO
**TACO** ON 30 YEARS

SANJAY SADHANA
&
FAMILY

CONGRATULATIONS TO
**TACO** ON 30 YEARS

RAMA RAO GUDHE
&
VASAVI GUDHE

CONGRATULATIONS TO
**TACO** ON 30 YEARS

# KOTESWA RAO NALLURI
# &
# SUSHEELA NALLURI

*Best wishes to*
*TACO on the 30th Anniversery*



## Amar and Smitha Reddy

Whetstone Dental Group
(614)268 2237

Westerville Dental Group
(614)882 6003

Sidney Similes Sidney Office
(937)492 9983

Dayton Dental Group
(937)890 4820

Graceland Dental Dayton OH
(937)233 9655

Reynoldsburg Dental Group
(614)866 8111

## Venkataratnam Advanced Software Solutions LLC.

Solutions for Retail Point of Sale Systems including Microsoft Dynamics suite of products.



**Data Recovery and Network infrastructure Solutions.**

Advanced Database / File Recovery solutions from failures including data corruption, system crashes for laptops and desktops.



Contact
**vpsmartsolutions@outlook.com**
OR CALL 614-354-7661

- SQL Software Training for advanced users.
- Data Recovery and Network Infrastructure
- Retail Point of Sale Systems

***Computer crash / hard drive failure? No Problems.. Recover your data.***

*Wish you a very happy Diwali and a great New Year 2015.*



## Mugal Darbar

INDIAN & MUGHLAI CUISINE

GLUTEN FREE, VEGETARIAN & VEGAN OPTIONS AVAILABLE



**$5 OFF** your dinner with any food order of $25 or more

Get flyer along to avail the deal

THE FIRST TIME AUTHENTIC MUGHLAI INDIAN FOOD HAS BEEN INTRODUCED IN OHIO !

**WE ALSO OFFER**

Lunch buffet everyday
Catering & delivery
Hall for private parties
- Carryout


Space for business meeting, dinner, rehersal wedding or any event

2321 North High Street, Columbus Ohio 43202
614-429-0700, 614-477-6065



## NEW BREAST SURGEON

**Dr. Deepa Halaharvi is a board eligible general surgeon and fellowship trained breast surgeon.**



**Specializing in:**

Benign breast disease management
Breast cancer diagnosis and treatment
Oncoplastic breast surgery
Lumpectomies, skin-sparing, nipple-sparing mastectomies
High-risk breast cancer prevention

**Dr. Halaharvi's interests include:**

Educating men and women on breast cancer awareness
Teaching nurses, medical students, residents
Community outreach activities
Clinical research on breast disease

**Currently accepting new patients in the following locations:**

**285 East State St**
**Suite 300**
**Columbus, OH 43215**

**5141 West Broad St**
**Suite 115**
**Columbus, OH 43228**

**2030 Stringtown Road**
**Suite 210**
**Grove City, OH 43123**

**Call For Appointments**
**614-566-0774**
**Fax: 614-533-0438**

*Best Wishes and Compliments*

PREMIER DENTAL CARE
OF COLUMBUS
DR. SABITHA PARASA




6938 E Broad Street, Columbus, OH 43213
614-861-8662
www.PremierDentalColumbus.com

Now accepting new patients
with convenient evening & weekend hours.
Most insurances accepted

STATE OF THE ART DENTAL SERVICES


Lonika Exquisite collections.....
Handcrafted Antique Hallmarked Gold jewelry, Diamond jewelry, Precious & Semiprecious studded jewelry, Meenakari Jewelry and many more....
Temple Collections
Traditional & Trendy Collections
For Appointments,
Please contact
Vineela Katragadda
vineek@gmail.com

Sri Ratnaraj Jewelers-Now Open at 6351 Sawmill Road, Dublin! (Next to Trader Joe's)




RICH HERITAGE MEETS NEW WORLD LUXURY...

- Fifth generation jewelers
- 22KDM Hallmarked Gold Jewelry and IGI Certified Diamond Jewelry. Exchange your old jewelry for new!
- A wide-range of selcetion from our exclusive and exquisite jewelry- with dependable customer services
- Custome designed jewelry orders accepted with aggressive delivery schedules!

Open Tuesday to Sunday
11:00 am to 08:00 pm

Srj.usa@hotmail.com
+1(614)-792-5393

Century 21

REAL ESTATE PROFESSIONALS

**Prasad Kota**
614.371.1516
Licensed Realtor and Investor

MLS

**Primas Properties**
Real Estate Services

http://www.primasproperties.com
prasad@primasproperties.com

Century 21 Capital
Gold
4227 Avery Road
Hilliard, Ohio 43026
614.876.2121

*Commercial Property Management*
*Residential Investments Consulting*

*Free Buyers representation*
*Free Investment Consulting*
*Never Satisfied until you are!!!*



# Do well by giving the gift of financial protection.

Give the gift of financial protection. We can help you develop a financial protection strategy that helps you protect what matters most to you.




Erik Brown, CFP®
Financial Services Professional*
Agent, New York Life Insurance Company
485 Metro Place South,Suite 350
Dublin, OH 43017
browne@ft.newyorklife.com
(330) 708-9384


EOE M/F/D/V

Life Insurance. Retirement. Long-Term Care.

KEEP GOOD GOING

NEW YORK LIFE


SMRU517254CV(Exp.09/10/2015) ©2013 New York Life Insurance Company, 51 Madison Avenue, New York, NY 10010.
Keep Good Going® is a registered trademark of New York Life Insurance Company, all rights reserved.
*Registered Representative offering services through NYLIFE Securities LLC (member FINRA/SIPC), a Licensed Insurance Agency.

ERP Analysts
We do IT

*An Inc 500 and CMMI Level 3 Appraised company*

- Oracle Platinum Partner
- Inc 500 fastest growing privately held
- Business First fast 50 - 4 years in a row
- #85 in Deloitte Tech. Fast 500 in NA
- ISO 9001 & 27001 certified corporate
- SBA 8(a) certified company
- Minority Business Enterprise (MBE)
- GSA schedule 70 holder

Sponsor kids

ERPA family and friends founded sponsor kids foundation to educate and support unfortunate kids across the world. www.sponsokids

Contact ERPA

Primary Business Address
425 Metro Pl N
Suite 510
Dublin, OH 43016

Phone: (877) 666 ERPA
Fax: (888) 432 0204
e-mail: info@erpanalysts.com
web: www.erpanalysts.com

ORACLE Platinum Partner CMMI GSA SBA Inc. 500